RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

అన్వేషణ నేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 166 | శుక్రవారం 30 అక్టోబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

కులం, మతం, డబ్బుతో దేశాన్ని విభజించాలని చూస్తున్నారు: వెంకయ్య నాయుడు..

కులం, మతం, డబ్బుతో కొన్ని శక్తులు దేశాన్ని విభజించాలని చూస్తున్నాయని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. అలాంటి శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. యువత సానుకూల ఆలోచనలతో ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ దేశ చట్టాలు, నిబంధనలను పాటిస్తూ తమ బాధ్యతలను నిర్వర్తిస్తే దేశం బలోపేతమవుతుందని హితవు పలికారు. దేశ ప్రజలందరూ వికసిత్ భారత్ కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఢిల్లీలో 'భారత్ కీ సోచ్' మంత్రం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వికసిత్ భారత్ కోసం పౌరుల విధులపై చర్చా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

రాజ్యాంగాన్ని కాపాడుకోవాలనుకునే వారందరూ

ఢిల్లీ మార్చ్‌కు రావాలి: రాహుల్ గాంధీ

ఓట్ చోరీకి వ్యతిరేకంగా నవంబర్ 1న ఢిల్లీలో నిర్వహించే మెగా మార్చ్‌కు అందరూ తప్పకుండా రావాలని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా కోరారు. ఇది ఒక రాజకీయ పార్టీ నడిపే మార్చ్ కాదని.. భారతదేశ ఆత్మ తరపున నిర్వహిస్తున్న మార్చ్ అని రాహుల్ అన్నారు.'ఓట్ చోరీని అడ్డుకోవడానికి ఢిల్లీలోని రాంలీలా మైదాన్‌లో నవంబర్ 1న మెగా మార్చ్ నిర్వహిస్తున్నాం. ప్రతి ఒక్కరూ మార్చ్‌లో పాల్గొనాలి. ఇది ఒక రాజకీయ పార్టీ నిర్వహిస్తున్న మార్చ్ కాదు. భారతదేశ ఆత్మ తరపున నిర్వహిస్తున్న మార్చ్. నరేంద్ర మోదీ, అమిత్ షా, జ్ఞానేశ్ కుమార్‌లతో విసిగిపోయిన వారందరూ.. ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని కాపాడాలనుకునే వారందరూ ఈ మార్చ్‌లో పాల్గొనాలి.

ఎన్సీఎల్టీ, ఎన్సీఎల్ఏటీ నియామకాలపై సుప్రీంకోర్టు ఆగ్రహం..

ఎన్సీఎల్టీ , ఎన్సీఎల్ఏటీ పనితీరుపై సుప్రీంకోర్టు ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎన్సీఎల్టీ, ఎన్సీఎల్ఏటీలను కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పూర్తిగా హైజాక్ చేసిందంటూ సంచలన వ్యాఖ్యలు చేసింది. ట్రైబ్యునళ్ల స్వయంప్రతిపత్తిపై ప్రశ్నలు సంధిస్తూ, కాంట్రాక్టు నియామకాలతో జ్యుడీషియల్ సభ్యులను ఇబ్బందులకు గురిచేయడంపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

బియ్యం బ్లాక్ మార్కెట్ చేస్తే కఠిన చర్యలు.. ట్రేడ్ లైసెన్సులు రద్దు చేస్తాం: స్టీఫెన్ రవీంద్ర

బియ్యం బ్లాక్ మార్కెట్ చేసేవారికి సివిల్ సప్లైస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. బియ్యం స్మగ్లింగ్ చేసేవారిపై బైండోవర్ కేసులు బుక్ చేస్తున్నామని తెలిపారు. ఈరోజు (గురువారం) ఏబీఎన్-ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. ఎల్‌నినో నేపథ్యంలో బియ్యం ధరలు పెరగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బియ్యం అక్రమ అమ్మకాలపై సమాచారంతో రైడ్స్ నిర్వహిస్తున్నామన్నారు. విజిలెన్స్ అధికారులతో కలిసి హైదరాబాద్‌తో పాటు వివిధ చోట్ల తనిఖీలు చేస్తున్నామని తెలిపారు.

కేటీఆర్‌పై వ్యక్తిగత వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నా: కొండా సురేఖ

బీఆర్ఎస్ నేత కేటీఆర్‌పై వ్యక్తిగత వ్యాఖ్యలు చేసిన అంశంపై ఎమ్మెల్యే కొండా సురేఖ స్పందించారు. కేటీఆర్‌పై ఉద్దేశపూర్వకంగా వ్యాఖ్యలు చేయలేదని స్పష్టం చేశారు. విపక్షాన్ని విమర్శించే క్రమంలోనే ఆ వ్యాఖ్యలు చేశానని వివరణ ఇచ్చారు. అయితే.. ఆ సందర్భంలో కొన్ని నిరాధారమైన వ్యాఖ్యలు చేయకుండా ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. రాజకీయ విమర్శలు చేసే సమయంలో చోటుచేసుకున్న ఈ పరిణామంపై స్పందిస్తూ తన వైఖరిని వెల్లడించారు.

క్యాన్సర్ మందుల ధరలకు బ్రేక్ పడలేదా? సుప్రీంకోర్టు ఆదేశించినా మారని 37 ఔషధాల ధరలు!

క్యాన్సర్ వ్యాధితో పోరాడుతున్న రోగులకు, వారి కుటుంబాలకు మళ్లీ తీవ్ర నిరాశే ఎదురైంది. క్యాన్సర్ మందుల ధరలను తగ్గించాలని సుప్రీంకోర్టు ఆదేశించినప్పటికీ, ఫార్మాస్యూటికల్ కంపెనీల వైఖరి వల్ల ఆశించిన స్థాయిలో ధరల ఊరట లభించలేదు. నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (ఎన్‌పీపీఏ) తాజాగా విడుదల చేసిన 543 బ్రాండ్ల క్యాన్సర్ ఔషధాల నూతన ధరల జాబితా ప్రకారం, నవంబర్ 9 నుంచి అమలులోకి రానున్న సవరించిన గరిష్ఠ రిటైల్ ధరలలో (ఎంఆర్పీ) కీలకమైన 37 పేటెంట్ క్యాన్సర్ మందుల ధరల్లో ఎలాంటి మార్పూ లేదని స్పష్టమైంది.

కొండా సురేఖ బేషరతుగా క్షమాపణలు చెప్పాల్సిందే

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై గతంలో చేసిన వ్యక్తిగత వ్యాఖ్యల విషయంలో మాజీ మంత్రి కొండా సురేఖ షరతులు లేకుండా క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. సురేఖ తన వ్యాఖ్యలను కేవలం వెనక్కి తీసుకుంటే సరిపోదని ఆయన స్పష్టం చేశారు.

ఓట్ల తొలగింపు సరైనదే: 'సర్'కు అనుకూలంగా కర్ణాటక కాంగ్రెస్ మంత్రి వ్యాఖ్యలు

కర్ణాటక ఓటర్ల జాబితా నుంచి దాదాపు కోటి ఓట్లను తొలగించడాన్ని రాష్ట్ర కాంగ్రెస్ మంత్రి సతీశ్ జార్కిహోళి సమర్థించారు. ఈ ప్రక్రియ నిబంధనల ప్రకారమే, అత్యంత పారదర్శకంగా జరిగిందని ఆయన స్పష్టం చేశారు. మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు, రెండు చోట్ల ఓటు ఉన్న డూప్లికేట్ ఓటర్ల పేర్లను మాత్రమే తొలగించారని, ఇది సరైన నిర్ణయమేనని ఆయన పేర్కొన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడుకోవాలనుకునే వారందరూ ఢిల్లీ మార్చ్‌కు రావాలి: రాహుల్ గాంధీ

ఇంటర్నెట్ డెస్క్:

ఓట్ చోరీకి వ్యతిరేకంగా నవంబర్ 1న ఢిల్లీలో నిర్వహించే మెగా మార్చ్‌కు అందరూ తప్పకుండా రావాలని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా కోరారు. ఇది ఒక రాజకీయ పార్టీ నడిపే మార్చ్ కాదని.. భారతదేశ ఆత్మ తరఫున నిర్వహిస్తున్న మార్చ్ అని రాహుల్ అన్నారు. 'ఓట్ చోరీని అడ్డుకోవడానికి ఢిల్లీలోని రాంలీలా మైదాన్‌లో నవంబర్ 1న మెగా మార్చ్ నిర్వహిస్తున్నాం. ప్రతి ఒక్కరూ మార్చ్‌లో పాల్గొనాలి. ఇది ఒక రాజకీయ పార్టీ నిర్వహిస్తున్న మార్చ్ కాదు. భారతదేశ ఆత్మ తరఫున నిర్వహిస్తున్న మార్చ్. నరేంద్ర మోదీ, అమిత్ షా, జ్ఞానేశ్ కుమార్‌లతో విసిగిపోయిన వారందరూ.. ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని కాపాడాలనుకునే వారందరూ ఈ మార్చ్‌లో పాల్గొనాలి. ఇది దేశం మొత్తం తెలిపే నిరసన. పోలీసుల లాఠీలకు భయపడకండి. రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రతి విద్యార్థి సంఘం ఈ మార్చ్‌లో పాల్గొనాలి. మీ ఆలోచనలు, వ్యక్తీకరణపై దాడి జరుగుతోందని భావిస్తే తప్పకుండా రండి' అంటూ రాహుల్ ఎక్స్ లో పోస్ట్ చేశారు.

కులం, మతం, డబ్బుతో దేశాన్ని విభజించాలని చూస్తున్నారు: వెంకయ్య నాయుడు..

ఢిల్లీ:

కులం, మతం, డబ్బుతో కొన్ని శక్తులు దేశాన్ని విభజించాలని చూస్తున్నాయని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. అలాంటి శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. యువత సానుకూల ఆలోచనలతో ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ దేశ చట్టాలు, నిబంధనలను పాటిస్తూ తమ బాధ్యతలను నిర్వర్తిస్తే దేశం బలోపేతమవుతుందని హితవు పలికారు. దేశ ప్రజలందరూ వికసిత్ భారత్ కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఢిల్లీలో 'భారత్ కీ సోచ్' మంత్రం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వికసిత్ భారత్ కోసం పౌరుల విధులపై చర్చా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన వెంకయ్య నాయుడు కీలక ప్రసంగం చేశారు. మాజీ ఉప రాష్ట్రపతి మాట్లాడుతూ.. వికసిత్ భారత్ కోసం ప్రజలంతా పాటుపడాలని విజ్ఞప్తి చేశారు. 'సర్వేజనా సుఖినోభవంతు', 'వసుధైవ కుటుంబం' అనే నినాదాలతో భారత్ ముందుకు సాగుతోందన్నారు. సమాజంలో ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములవుతూ దేశభక్తితో మెలగాలని పిలుపునిచ్చారు. దేశంలో నెలకొన్న పరిస్థితులపై ప్రజలు ఆలోచించాలని, అన్ని అంశాలను పరిశీలించిన తర్వాతే ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఓటు ద్వారా ప్రజలు మార్పును సాధించవచ్చని చెప్పుకొచ్చారు. సమాజంలో శాంతియుత వాతావరణం ఎంతో ముఖ్యమని, అనవసర ఆందోళనల వల్ల నష్టం జరుగుతుందని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. కుటుంబం నుంచి ప్రపంచం వరకు శాంతి ఎంతో అవసరమని చెప్పారు. పిల్లలు మొబైల్ ఫోన్లకు బానిసలు కాకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని సూచించారు. కృత్రిమ మేధ (ఏఐ) కారణంగా ప్రజల ఆలోచనా శక్తి, సృజనాత్మకత తగ్గకూడదనీ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ దేశానికి మేలు చేయాలనే ఉద్దేశంతో వికసిత్ భారత్ కోసం కృషి చేయాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కోరారు.

ఎన్సీఎల్టీ, ఎన్సీఎల్ఏటీ నియామకాలపై సుప్రీంకోర్టు ఆగ్రహం..

ఢిల్లీ:

ఎన్సీఎల్టీ , ఎన్సీఎల్ఏటీ పనితీరుపై సుప్రీంకోర్టు ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎన్సీఎల్టీ, ఎన్సీఎల్ఏటీలను కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పూర్తిగా హైజాక్ చేసిందంటూ సంచలన వ్యాఖ్యలు చేసింది. ట్రిబ్యునళ్ల స్వయంప్రతిపత్తిపై ప్రశ్నలు సంధిస్తూ, కాంట్రాక్టు నియామకాలతో జ్యుడీషియల్ సభ్యులను ఇబ్బందులకు గురిచేయడంపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రైవేట్ కంపెనీల ద్వారా కాంట్రాక్టు నియామకాలను తక్షణమే నిలిపివేయాలని సూచించారు. యూపీఎస్సీ (ఖురాజ), ఎస్ఎస్సీ (గురాజ) ద్వారా పారదర్శకంగా, క్రమబద్ధమైన నియామకాలు చేపట్టాలని సీజేఐ సూచించారు. ట్రిబ్యునళ్ల అధ్యక్షులకే నియామకాల విషయంలో పూర్తి స్వయంప్రతిపత్తి ఉండాలని స్పష్టం చేశారు. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ట్రిబ్యునళ్లను తన ఆధీనంలో ఉంచుకోవాలని చూడటం శోచనీయమని సీజేఐ ధర్మాసనం మండిపడింది. తాత్కాలిక ఉపశమనంగా ప్రభుత్వ శాఖల నుంచి డిప్యుటేషన్‌పై సిబ్బందిని తీసుకోవాలని సూచించింది. గతంలో కాంట్రాక్టు ఉద్యోగులు ఒరిజినల్ రికార్డులతో పారిపోయిన ఘటనలనూ ధర్మాసనం గుర్తుచేసింది. మరోవైపు, ఆరేళ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్టు సిబ్బందిని రాత్రికి రాత్రే తొలగించవద్దని న్యాయస్థానానికి సీనియర్ అడ్వకేట్ మీనాక్షి అరోరా విజ్ఞప్తి చేశారు.

కేటీఆర్‌పై వ్యక్తిగత వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నా: కొండా సురేఖ

హైదరాబాద్,

బీఆర్ఎస్ నేత కేటీఆర్‌పై వ్యక్తిగత వ్యాఖ్యలు చేసిన అంశంపై ఎమ్మెల్యే కొండా సురేఖ స్పందించారు. కేటీఆర్‌పై ఉద్దేశపూర్వకంగా వ్యాఖ్యలు చేయలేదని స్పష్టం చేశారు. విపక్షాన్ని విమర్శించే క్రమంలోనే ఆ వ్యాఖ్యలు చేశానని వివరణ ఇచ్చారు. అయితే.. ఆ సందర్భంలో కొన్ని నిరాధారమైన వ్యాఖ్యలు చేయకుండా ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. రాజకీయ విమర్శలు చేసే సమయంలో చోటుచేసుకున్న ఈ పరిణామంపై స్పందిస్తూ తన వైఖరిని వెల్లడించారు. కేటీఆర్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యల వెనుక వ్యక్తిగత దురుద్దేశం లేదని పేర్కొన్నారు. కేటీఆర్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులను బాధపెట్టాలని గానీ.. వారి ప్రతిష్ఠకు భంగం కలిగించాలని గానీ తనకు ఎలాంటి ఉద్దేశం లేదని కొండా సురేఖ తెలిపారు. తన వ్యాఖ్యల వల్ల వారు నొచ్చుకుని ఉంటే చింతిస్తున్నానని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గతంలో చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నట్లు స్పష్టం చేశారు. విపక్షంపై విమర్శలు చేసే క్రమంలో కొన్ని వ్యాఖ్యలు చేయకుండా ఉండాల్సిందని ఆమె చేసిన ప్రకటన రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

ఓట్ల తొలగింపు సరైనదే: 'సర్'కు అనుకూలంగా కర్ణాటక కాంగ్రెస్ మంత్రి వ్యాఖ్యలు

కర్ణాటకలో కోటి ఓట్ల తొలగింపును సమర్థించిన మంత్రి సతీశ్

మరణించిన, నకిలీ ఓటర్ల పేర్లనే తొలగించారని స్పష్టీకరణ

ఓటర్ల జాబితా సవరణ అత్యంత పారదర్శకంగా జరిగిందని వెల్లడి

కర్ణాటక ఓటర్ల జాబితా నుంచి దాదాపు కోటి ఓట్లను తొలగించడాన్ని రాష్ట్ర కాంగ్రెస్ మంత్రి సతీశ్ జార్కిహోళి సమర్థించారు. ఈ ప్రక్రియ నిబంధనల ప్రకారమే, అత్యంత పారదర్శకంగా జరిగిందని ఆయన స్పష్టం చేశారు. మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు, రెండు చోట్ల ఓటు ఉన్న డూప్లికేట్ ఓటర్ల పేర్లను మాత్రమే తొలగించారని, ఇది సరైన నిర్ణయమేనని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)లో ఎలాంటి గందరగోళం, అక్రమాలు జరగలేదని ఆయన తెలిపారు. ఈ చర్యల వల్ల అర్హులైన ఏ ఒక్క ఓటరు హక్కుకు భంగం కలగలేదని, బోగస్ ఓట్లను ఏరివేయడానికే ఈ ప్రక్రియ దోహదపడిందని వివరించారు. సర్ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకత కర్ణాటకకు సంబంధించినది కాదని జార్కిహోళి స్పష్టం చేశారు. బీహార్, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర వంటి ఇతర రాష్ట్రాల్లో ఈ ప్రక్రియను అమలు చేసిన తీరుపైనే తమకు అభ్యంతరాలు ఉన్నాయని చెప్పారు. కర్ణాటకలో మాత్రం సిబ్బందికి సరైన శిక్షణ ఇవ్వడం, ముందస్తు సమాచారం అందించడం వల్ల సవరణ ప్రక్రియ సక్రమంగా పూర్తయిందని అన్నారు. ఇతర రాష్ట్రాల్లో కూడా ఇంతే పద్ధతిగా, పారదర్శకంగా చేసి ఉంటే బాగుండేదని ఆయన అభిప్రాయపడ్డారు. ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేయాలనే విధానం మంచిదే అయినా, దాన్ని అమలు చేసే తీరు సరిగ్గా ఉండాలన్నదే తమ ప్రధాన ఉద్దేశమని అన్నారు.

క్యాన్సర్ మందుల ధరలకు బ్రేక్ పడలేదా? సుప్రీంకోర్టు ఆదేశించినా మారని 37 ఔషధాల ధరలు!

క్యాన్సర్ వ్యాధితో పోరాడుతున్న రోగులకు, వారి కుటుంబాలకు మళ్లీ తీవ్ర నిరాశే ఎదురైంది. క్యాన్సర్ మందుల ధరలను తగ్గించాలని సుప్రీంకోర్టు ఆదేశించినప్పటికీ, ఫార్మాస్యూటికల్ కంపెనీల వైఖరి వల్ల ఆశించిన స్థాయిలో ధరల ఊరట లభించలేదు. నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (చీరాూ) తాజాగా విడుదల చేసిన 543 బ్రాండ్ల క్యాన్సర్ ఔషధాల నూతన ధరల జాబితా ప్రకారం, నవంబర్ 9 నుంచి అమలులోకి రానున్న సవరించిన గరిష్ట రిటైల్ ధరలలో (వీ౹రా) కీలకమైన 37 పేటెంట్ క్యాన్సర్ మందుల ధరల్లో ఎలాంటి మార్పు లేదని స్పష్టమైంది.

రొమ్ము క్యాన్సర్ ఔషధం 'ఫెస్గో' దీని ఉమ్మడి డోస్ ధర అత్యధికంగా రూ. 4.93 లక్షలుగానే ఉంది.

నవంబర్ 9 నుంచి నుంచి కొత్త వీ౹రాల అమలు

ఎన్‌పీపీఏ మొత్తం 543 బ్రాండ్ల నాన్-షెడ్యూల్డ్ క్యాన్సర్ ఔషధాల జాబితాను విడుదల చేసింది. సవరించిన ఈ నూతన గరిష్ఠ రిటైల్ ధరలు నవంబర్ 9 నుంచి అమలులోకి రానున్నాయి. అత్యంత వ్యయభరితమైన కీమోథెరపీ, ఇమ్యునోథెరపీ మందుల ధరలు యథాతథంగా ఉండటంతో క్యాన్సర్ బాధితులపై ఆర్థిక భారం కొనసాగుతూనే ఉంది.

నిపుణుల అభిప్రాయం, హెచ్చరికలు

కేవలం ట్రేడ్ మార్జిన్ పరిమితులు విధించడం వల్ల రోగులకు లభించే ప్రయోజనం నామమాత్రమేనని ఆరోగ్య రంగ నిపుణులు పేర్కొంటున్నారు. విదేశీ పేటెంట్ కంపెనీల ఏకఛత్రాధిపత్యాన్ని, అధిక ధరలను అరికట్టాలంటే భారత ప్రభుత్వం తక్షణమే 'కంపల్సరీ లైసెన్సింగ్' నిబంధనను అమలు చేయాలని సూచిస్తున్నారు. దీనివల్ల దేశీయ కంపెనీలు కూడా ఈ మందులను సరసమైన ధరలకే తయారుచేసే అవకాశం లభిస్తుంది.

కొండా సురేఖ బేషరతుగా క్షమాపణలు చెప్పాల్సిందే: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

గతంలో కేటీఆర్‌పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్న కొండా సురేఖ

వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటే సరిపోదన్న ప్రవీణ్ కుమార్

టామ్‌కామ్ సంస్థను మంత్రి వివేక్ దుర్వినియోగం చేస్తున్నారని విమర్శ

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై గతంలో చేసిన వ్యక్తిగత వ్యాఖ్యల విషయంలో మాజీ మంత్రి కొండా సురేఖ షరతులు లేకుండా క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. సురేఖ తన వ్యాఖ్యలను కేవలం వెనక్కి తీసుకుంటే సరిపోదని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ భవన్ లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్‌పై తన వ్యాఖ్యలు ఉద్దేశపూర్వకమైనవి కావని, వాటిని వెనక్కి తీసుకుంటున్నానని కొండా సురేఖ తాజాగా చేసిన ప్రకటనపై ప్రవీణ్ కుమార్ స్పందించారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి అలాంటి వ్యాఖ్యలు చేయడం నేరమని, ఆమె మాటలు తెలంగాణ మహిళల, రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీశాయని ఆరోపించారు. కేటీఆర్ పెద్ద మనసుతో కోర్టుకు వెళ్లారని, వాస్తవానికి ఆమెపై క్రిమినల్ కేసు పెట్టాల్సిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదే సమయంలో హరీశ్ రావుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌లకు కూడా ఇదే గతి పడుతుందని హెచ్చరించారు. ఇదే సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామిపై ప్రవీణ్ కుమార్ తీవ్ర ఆరోపణలు చేశారు. నిరుద్యోగ యువతకు విదేశాల్లో ఉపాధి కల్పించేందుకు ఏర్పాటు చేసిన టామ్‌కామ్ (తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ) సంస్థను మంత్రి వివేక్ దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. జర్మనీలో ఉద్యోగాల పేరుతో ప్రకటనలు ఇచ్చి, ఒక్కో అభ్యర్థి నుంచి రూ. 4.10 లక్షలు వసూలు చేశారని

ఆరోపించారు. ఉచితంగా ఇవ్వాల్సిన అవకాశాలకు డబ్బులు వసూలు చేయడమే కాకుండా, టామ్‌కామ్ పేరుతో కాకుండా 'ఫెయిర్ స్ట్రీట్' అనే ప్రైవేట్ సంస్థ పేరుతో ఒప్పందాలు చేసుకున్నారని తెలిపారు. 200 మంది నుంచి డబ్బులు వసూలు చేసి, 10 మందిని కూడా జర్మనీకి పంపలేదని అన్నారు. మెకాట్రానిక్స్ ఉద్యోగం అని చెప్పి పంపిన ఓ యువకుడికి అక్కడ కత్తి ఇచ్చి బీఫ్, మటన్ కోయమన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి వివేక్ తన కుమారుడు గడ్డం వంశీకృష్ణను ఇలాగే పంపిస్తారా? అని ప్రశ్నించారు.

బియ్యం బ్లాక్ మార్కెట్ చేస్తే కఠిన చర్యలు.. ట్రేడ్ లైసెన్సులు రద్దు చేస్తాం: స్టీఫెన్ రవీంద్ర

హైదరాబాద్,

బియ్యం బ్లాక్ మార్కెట్ చేసేవారికి సివిల్ సప్లైస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. బియ్యం స్మగ్లింగ్ చేసేవారిపై బైండోవర్ కేసులు బుక్ చేస్తున్నామని తెలిపారు. ఈరోజు (గురువారం) ఏబీఎన్-ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. ఎల్‌నినో నేపథ్యంలో బియ్యం ధరలు పెరగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బియ్యం అక్రమ అమ్మకాలపై సమాచారంతో రైడ్స్ నిర్వహిస్తున్నామన్నారు. విజిలెన్స్ అధికారులతో కలిసి హైదరాబాద్‌తో పాటు వివిధ చోట్ల తనిఖీలు చేస్తున్నామని తెలిపారు. రైస్ ఇల్లీగల్ బ్లాక్ మార్కెట్ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. స్టాక్‌కు మించి బియ్యం నిల్వ చేస్తే కేసులు పెడతామని స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. రైస్ మిల్లర్స్, హోల్ సేలర్స్, రీటైలర్స్‌ను పిలిచి బియ్యం ధరలు తగ్గించాలని చెప్తున్నామని అన్నారు. ధరలు ఎందుకు పెరుగుతున్నాయన్న దానిపై స్టడీ చేస్తున్నామని.. బియ్యం ధరలు తగ్గించని వారిపై కేసులు తప్పవని స్పష్టం చేశారు. వచ్చే ఏడాది అక్టోబర్ వరకు బియ్యం నిల్వలు ఉన్నాయని వెల్లడించారు. 28 ఎల్ఎమ్‌టీ స్టాక్స్ ఉన్నాయని తెలిపారు. 25 కేజీలకు బదులు 23, 24 కేజీల రైస్ బ్యాగ్‌లను అమ్ముతున్నట్లు సమాచారం వచ్చిందని.. అలాంటి వారి ట్రేడ్ లైసెన్స్‌లను రద్దు చేస్తామని సివిల్ సప్లైస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర పేర్కొన్నారు.

నకిరేకల్

శాలిగౌరారం మండలం ఇటిక్యాలపాడు గ్రామ మాజీ సర్పంచ్ అంబటి అంజయ్య గారు రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి, మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాసనగారి నాగరాజు
తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ాజ యస్సి డిపార్ట్మెంట్ రాష్ట్ర కార్యదర్శి
ఉమ్మడి మెదక్ జిల్లా అందోలు నియోజకవర్గం

నూతన వధూవరులను ఆశీర్వదించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

(పరకాల - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 29, 2026)

పరకాల నియోజకవర్గంలోని సంగెం, గీసుగొండ మండలాల్లో గురువారం నిర్వహించిన పలు వివాహ వేడుకలకు పరకాల మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి హాజరయ్యారు. వేడుకల్లో నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

సంగెం మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన కూకట్ల రేణుక - మహేందర్ దంపతుల కుమారుడు వంశీ - స్ఫూర్తిల వివాహ మహోత్సవానికి చల్లా ధర్మారెడ్డి హాజరై నూతన దంపతులను దీవించారు. అనంతరం సంగెం మండలం పోచమ్మతండ గ్రామానికి చెందిన అజ్మీర సమ్మక్క - వర్జ దంపతుల కుమార్తె సుమలత, గీసుగొండ మండలం విశ్వనాథపురం గ్రామానికి చెందిన వాంకుడోతు సారమ్మ - నరసింహ దంపతుల కుమారుడు రాజకుమార్‌ల వివాహ వేడుకలో పాల్గొన్నారు. అలాగే గీసుగొండ మండలం దస్రుతండకు చెందిన బదావత్ బులమ్మ - మోతీలాల్ దంపతుల కుమార్తె రితిక - రాజకుమార్‌ల పెళ్లి వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

ఈ వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యేతో పాటు బీఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు రూ. 5 లక్షల ఎల్‌ఓసీ అందజేత: ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చొరవ

(ఇల్లంద - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 29, 2026)

వర్ధన్నపేట నియోజకవర్గం, వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన పాలకుర్తి భారతమ్మ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చేరగా, వైద్యం కోసం స్థానిక శాసనసభ్యులు కేఆర్ నాగరాజు తక్షణమే స్పందించి రూ. 5 లక్షల ఎల్‌ఓసీ (ాూజ) మంజూరు చేయించారు. అనారోగ్య విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నాగరాజు వెంటనే స్పందించి బాధితురాలికి మెరుగైన వైద్యం అందేలా చొరవ చూపారు.

ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోశాల వెంకన్న గౌడ్, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్యలు ఇల్లంద గ్రామంలో పాలకుర్తి భారతమ్మ కోడలు పాలకుర్తి దివ్యకు ఎల్‌ఓసీ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత పాలకులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఎల్‌ఓసీలు అందించడంలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించారని, కేవలం తూతూ మంత్రంగా రూ. 50 వేలు లేదా లక్ష రూపాయలు మాత్రమే ఇచ్చేవారని విమర్శించారు. ఆపదలో ఉన్న ఎవరికైనా పార్టీలకు అతీతంగా స్పందించి, హాస్పిటల్‌లో చేరిన ఒకటి రెండు రోజుల్లోనే భారీ ఎత్తున ఎల్‌ఓసీలు అందించి ప్రాణాలు కాపాడుతున్న గొప్ప నాయకుడు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అని కొనియాడారు. కేఆర్ అంటేనే కమిట్‌మెంట్ అని, నియోజకవర్గ ప్రజలకు ఆయన ఎల్లప్పుడూ అండగా ఉంటారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇల్లంద గ్రామ కమిటీ అధ్యక్షుడు

ఎద్దు రాజేంద్ర ప్రసాద్, ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెపాక సమ్మయ్య, రాజా రాజేశ్వర దేవస్థానం చైర్మన్ మైదాం బుచ్చి మల్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు గడ్డం సమ్మయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దుప్పెల్లి ఏలీయా, బాషబోయిన ప్రవీణ్, బూరుగు రమేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఐక్యత సందేశంతో 5కే, 10కే వాక్‌థాన్ ఈ నెల 31న ప్రారంభం

హన్మకొండ అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 29, 2026

సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించే జాతీయ ఐక్యత దినోత్సవం ఏక్తా దివస్ సందర్భంగా మరియు విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్‌లో భాగంగా ఈ నెల 31న 5కే, 10కే వాక్‌థాన్, రన్ నిర్వహించనున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత తెలిపారు. జాతీయ ఐక్యత సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు.

శనివారం ఉదయం 6 గంటలకు హనుమకొండ పోలీస్ హెడ్‌క్వార్టర్స్ నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమవుతుంది. అక్కడి నుంచి మట్టేవాడ పోలీస్ స్టేషన్ వరకు చేరుకుని, తిరిగి పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కు చేరుకోవడంతో వాక్‌థాన్, రన్ ముగుస్తుంది. ఈ కార్యక్రమంలో పురుషులు, మహిళలు, సీనియర్ సిటిజన్లు పెద్ద సంఖ్యలో పాల్గొనవచ్చని సీపీ వెల్లడించారు. విజేతలకు ప్రత్యేక బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

ఈ వాక్‌థాన్‌లో పాల్గొనాలనుకునే ఆసక్తి గల వారు ష్ట్రజూం://ుశీఎం.స్త్రశీశీస్త్రశ్రీవ.ఛిశీఎ/టశీతీఎం/ు/వ/1ఖీూ×జూఋూఎఔజు57ూఖూ9వఙ=0ఎ ూజఎశవఎశ్ఐఔఋఖఇఖూశ–ఖస్త్ర109ణఎచీతీ3శ45వీ–ు/జఱవఓటశీతీఎ లింక్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

రేపు పీఏసీఎస్ నూతన చైర్మన్ల ప్రమాణ స్వీకారం: ఏర్పాట్లు పూర్తి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రేవూరి జలంధర్ రెడ్డి

(ఆత్మకూరు - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 29, 2026)

హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని ఆత్మకూరు, పెంచికలపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) నూతన చైర్మన్లు, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రేవూరి జలంధర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నిర్వహించనున్న ఈ కార్యక్రమాలకు పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు ఆత్మకూరు పీఏసీఎస్ చైర్మన్‌గా నాగేల్లి స్వప్న, మధ్యాహ్నం 3 గంటలకు పెంచికలపేట పీఏసీఎస్ చైర్మన్‌గా ఏగితే లింగన్న ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు వెల్లడించారు. రైతులకు, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ ఈ సహకార సంఘాలు ముందుకు సాగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలకు పార్టీ జిల్లా, సమన్వయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, రైతు, మహిళా, యువజన సంఘాల ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని రేవూరి జలంధర్ రెడ్డి పిలుపునిచ్చారు.

పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి: జడ్జి జి. సాయి శరత్

?(పరకాల - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 29, 2026)

?పిల్లలపై లైంగిక వేధింపులను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ జి. సాయి శరత్ తెలిపారు. పరకాల మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో 'సురక్షిత్ బచ్‌పన్ అభియాన్' పాన్ ఇండియా ప్రచారంలో భాగంగా గురువారం పరకాలలోని బిట్స్ స్కూల్‌లో పోక్సో చట్టం--2012పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.

?ఈ సందర్భంగా జడ్జి సాయి శరత్ మాట్లాడుతూ 18 ఏళ్లలోపు బాలబాలికలందరికీ పోక్సో చట్టం పూర్తి రక్షణ కల్పిస్తుందని పేర్కొన్నారు. పిల్లలపై లైంగిక నేరాలు జరిగినట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. అత్యవసర సహాయం కోసం 1098 చైల్డ్ హెల్ప్‌లైన్, 112 సేవా నంబర్లను వినియోగించుకోవచ్చని వివరించారు. ప్రస్తుత రోజుల్లో సోషల్ మీడియా విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపుతోందని, సాంకేతికతను మరియు ఆన్‌లైన్ వేదికలను జాగ్రత్తగా వినియోగించుకోవాలని హితవు పలికారు.

?ఈ కార్యక్రమంలో బిట్స్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, లోక్ అదాలత్ సభ్యుడు ఒంటేరు రాజమౌళి, పరకాల ఎస్ఐ పి. పవన్, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదల డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు గారి క్యాంప్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించిన ప్రజాసంఘాల నేతలు.

పేదల డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారి పిఏకు వినతి పత్రం సమర్పిస్తున్న ప్రజా సంఘాల నేతలు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా: పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

?(పరకాల - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 29, 2026)

?బిఆర్ఎస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడే కార్యకర్తలు, వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని పరకాల మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి భరోసా ఇచ్చారు. పరకాల మున్సిపాలిటీలోని 2, 22వ వార్డులకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తల ఇళ్లలో ఇటీవల

సంభవించిన విషాదాల నేపథ్యంలో గురువారం వారి నివాసాలకు వెళ్లి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

?బిఆర్ఎస్ నాయకుడు బొచ్చు చిన్ని కృష్ణ తల్లి నర్సమ్మ, బొచ్చు అశోక్ (అయిలయ్య), తూముల సాంబయ్య ఇటీవల మృతి చెందగా, వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. పార్టీ శ్రేణుల కష్టసుఖాల్లో నిరంతరం తోడుగా ఉంటానని, ప్రతి కార్యకర్త కుటుంబాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటానని స్పష్టం చేశారు.

?అలాగే పరకాల సీనియర్ నాయకుడు, మాజీ వైస్ చైర్మన్ రేగురి విజయపాల్ రెడ్డి తల్లి రేగురి రంగమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ పరామర్శ కార్యక్రమాల్లో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదు ప్రక్రియలో నిర్లక్ష్యం తగదు: బిఆర్ఎస్ నాయకులు

(స్టేషన్ ఘన్‌పూర్ - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 29, 2026)

వరంగల్ - ఖమ్మం - నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడమే లక్ష్యంగా జఫర్‌గఢ్, స్టేషన్ ఘన్‌పూర్ రూరల్ మరియు పట్టణ మండలాల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. జఫర్‌గఢ్ రోడ్డులోని ఏఆర్ ఫంక్షన్ హాల్‌లో స్టేషన్ ఘన్‌పూర్ మాజీ శాసనసభ్యుడు తాటికొండ రాజయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి, తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు హాజరయ్యారు.

ఈ సందర్భంగా నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. రైతాంగం, ఉద్యోగులు, నిరుద్యోగులను విస్మరించి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తిరోగమనంలోకి నెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పేందుకే ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు వచ్చాయని పేర్కొన్నారు. రాష్ట్ర భవిష్యత్తును మలుపు తిప్పే ఈ ఎన్నికల్లో అర్హులైన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని పిలుపునిచ్చారు.

అనంతరం మండలాల పరిధిలోని గ్రామాల వారీగా ఓటరు నమోదు పురోగతిని నాయకులు సమీక్షించారు. గ్రామ స్థాయిలో ఇప్పటివరకు నమోదైన ఓట్ల వివరాలు, ఇంకా నమోదు కావాల్సిన వారి సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఓటరు నమోదు ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా బిఆర్ఎస్ శ్రేణులు సమన్వయంతో పనిచేసి ఎన్నికల్లో విజయాన్నే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, కౌన్సిలర్లు, రైతుబంధు సమితి మాజీ ప్రతినిధులు, మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, నూతన సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు మరియు నాయకులు పాల్గొన్నారు.

పేదల డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గారి క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం సమర్పించిన ప్రజాసంఘాల నేతలు

పేదల డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ వరంగల్ ఎంపీ కడియం కావ్య గారి క్యాంపు ఆఫీసులో పిఏకు వినతిపత్రం సమర్పిస్తున్న ప్రజాసంఘాల నేతలు

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

'అరుణాచల్ ప్రదేశ్'కు అగ్నిపరీక్ష

అరుణాచల్ ప్రదేశ్‌లోని తూర్పు సియాంగ్ జిల్లాలో 11,200 మెగావాట్ల జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం ప్రతిపాదించడం స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళనలకు దారి తీస్తోంది. టిబెట్ లోని ఎగువ ప్రాంతంలో 60,000 మెగావాట్ల సామర్థ్యం కలిగిన భారీ జలవిద్యుత్ ప్రాజెక్టును చైనా నిర్మిస్తోంది. ఇది నదీ తీరప్రాంత దేశమైన భారత్‌కు సవాలు విసురుతోంది. వరదలు ముంచుకు రావడంతోపాటు అనేక ప్రాంతాలు జలమయమవుతాయి. అందుకనే అరుణాచల్‌ప్రదేశ్ సియాంగ్ ప్రాజెక్టును తలపెట్టింది. గత సెప్టెంబర్‌లో అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గం ఈ ప్రాజెక్టు చేపట్టాలని తీర్మానించింది. ఈ మేరకు ప్రాజెక్టు ప్రాథమిక సాధ్యాసాధ్యాల నివేదిక రూపకల్పనకు సంబంధించిన కార్యకలాపాలు స్థానిక ప్రజల్లో ఆందోళనలను రేకెత్తించాయి. మ్యాప్‌లుచూడండి ఈ ప్రాజెక్టు వల్ల 27 గ్రామాలు మునిగిపోతాయని, సుమారు 1.5 లక్షల మంది తమ ఇళ్లువాకిళ్లు, పంటపొలాలు, చారిత్రక ప్రదేశాలు సర్వం జలమయమవుతాయని ప్రజలు అభ్యంతరాలను లేవదీస్తున్నారు. కానీ ప్రభుత్వం ప్రజల ఆందోళనలను పరిష్కరించడానికి బదులు సైనిక బలగాలను మోహరించడం, కొందరిని అరెస్టు చేయడంతో ఆందోళనలు మిన్నుముట్టాయి. ఇటీవలి కాలంలో టిబెట్‌లో సంభవించిన ప్రకృతి వైపరీత్యాలను ఉదాహరణగా చూపిస్తూ ప్రాజెక్టు వల్ల అభివృద్ధి సంగతి ఎలా ఉన్నా ప్రకృతి వైపరీత్యాలు తప్పవని ప్రజలు భయపడుతున్నారు. పర్యావరణ పరంగా అరుణాచల్ ప్రదేశ్ అత్యంత సున్నితమైన ప్రదేశం. అందువల్ల భారీ ప్రాజెక్టులు చేపట్టేటప్పుడు పర్యావరణ పరిరక్షణ అంశాలను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవలసి ఉంటుంది. కానీ ఇలాంటి అంశాలను పట్టించుకోకుండా ప్రజల అభిప్రాయాలను తెలుసుకోకుండా ఏకపక్ష ధోరణిలో తన ఆనకట్ట నిర్మాణం సాగిస్తోంది. వాస్తవాధీన రేఖ వెంబడి చైనా తన గ్రే జోన్ వ్యూహాలను ఇంకా కొనసాగిస్తోంది. సంఘాలుచూడండి అంటే పూర్తిస్థాయి యుద్ధానికి దారితీయకుండా ఒత్తిడి పెంచే చర్యల ద్వారా భారత్‌కు సవాలు విసురుతోంది. అరుణాచల్‌ప్రదేశ్‌లోని అనేక ప్రాంతాల్లో భారత్, చైనా సైనికుల మధ్య తరచుగా ముఖాముఖి సంఘర్షణలు, ప్రతిష్టంభనలు చోటు చేసుకుంటున్నాయని, ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటిబిపి) డైరెక్టర్ జనరల్ ఇటీవల ధ్రువీకరించిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా అరుణాచల్ ప్రదేశ్‌ను తన భూభాగంగా చైనా పేర్కొంటూ దానిని దక్షిణ టిబెట్‌గా పిలుస్తోంది. ఈ నేపథ్యంలో భారత్ తన మౌలిక సదుపాయాల అభివృద్ధిని, ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాల్లో రహదారులు, వంతెనలు, రవాణా వ్యవస్థలు, ఇతర వ్యూహాత్మక నిర్మాణాలను మరింత వేగంగా పూర్తి చేయడం తప్పనిసరి. అయితే అరుణాచల్ ప్రదేశ్ లోని సరిహద్దు ప్రాంతాల్లో నివసించే ప్రజలను విశ్వాసంలోకి తీసుకోవడం, వారి ఆందోళనలను పరిష్కరించడం, ప్రాజెక్టు ఎందుకు చేపట్టవలసి వచ్చిందో ప్రజలకు వివరించడం, ఎలాంటి నష్టాలు సంభవించవని భరోసా ఇవ్వడం ఇవన్నీ ప్రభుత్వ బాధ్యతలు. మ్యాప్‌లుచూడండి మరిన్ని కనుగొనండి జలవిద్యుత్ చూడండి పథకాలు చూడండి వాటర్ ప్యూరిఫైయర్లు ాశ్రీంశీ =ఘుః – లూలా విదేశాంగ విధానానికి ప్రజామోదం ాఃజవతీఅంవఎవత్ సరిహద్దునున్న ప్రజలు దేశానికి మొదటి రక్షణ కవచంగా ఉండడమే కాకుండా, తమ భూమికి సంరక్షకులు. సాయుధ దళాలకు వీరి మద్దతు చాలా అవసరం. కానీ ప్రజలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ప్రాజెక్టు నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్న కార్యకర్తలను అరెస్టు చేయడం మరింత ఉద్రిక్తతలకు దారితీసింది. గత రెండు మూడు రోజులుగా నిరసనలు హింసాకాండకు దారితీశాయి. హింస ప్రభావిత జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ఆదివారం కూడా భారతీయ నాగరిక్ సురక్షా సంహిత లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలు విధించారు. కేంద్ర హోం మంత్రిత్వశాఖ సుమారు 250 మంది ర్యాపిడ్ యాక్షన్ ఫోర్సు (ఆర్ఎఎఫ్) సిబ్బందిని విమానం ద్వారా ముంబై నుంచి అరుణాచల్ ప్రదేశ్‌కు తరలించింది. తూర్పు సియాంగ్ జిల్లా ప్రధాన కేంద్రం పాసీఘాట్‌లో ఆర్‌పిఎఫ్ సిబ్బందిని మోహరింప చేశారు. ఇప్పటికే హింస ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర రిజర్వు పోలీస్ ఫోర్సుకు చెందిన అనేక బృందాలు మోహరించి ఉన్నాయి. శుక్రవారం రాత్రంతా నిరసనకారులు విధ్వంసకాండ సాగించారు. సంఘాలుచూడండి మరిన్ని కనుగొనండి రాష్ట్ర వార్తలు సేవ వార్తలు చదవండి వార్తల వీడియోలు ాశ్రీంశీ =ఘుః – చాబహార్.. భారత్‌కు పరీక్ష! జాతీయ జలవిద్యుత్ సంస్థ (ఎన్‌హెచ్‌పి) కార్యాలయానికి, పోలీస్ స్టేషన్‌లో పార్కు చేసిన అనేక వాహనాలను తగుల బెట్టారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కాలింగ్ మోయోంగ్, మరో ఇద్దరు ఎంఎల్ఎల ఇళ్లను ధ్వంసం చేశారు. భద్రతాధికారులతో సంఘర్షణకు పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమాఖండ్ ప్రాంతీయ గిరిజనవర్గాల తోను, ఇతర సామాజిక వర్గా లతోను ఆదివారం చర్చలు జరిపారు. ప్రాజెక్టుపై తప్పుడు సమాచారం, దురభిప్రాయాలు వ్యాప్తి చెందుతున్నాయని, వాటిని నమ్మవద్దని సూచించారు. సియాంగ్‌లోయ ప్రజల ఆకాంక్షలకు, హక్కులకు ఎలాంటి నష్టం జరగదని, అలాగే జాతీయ ప్రయోజనాలను కూడా దృష్టిలో పెట్టకోవాలని సూచించారు. జలవిద్యుత్చూడండి కానీ నిరసనకారులు తమ డిమాండ్లను నెరవేర్చాలని పట్టుపడుతున్నారు. జలవిద్యుత్ ప్రాజెక్టును రద్దు చేయాలని, మోహరించి ఉన్న సాయుధ దళాలను తిరిగి వెనక్కు పంపాలని, అరెస్టయిన పదిమంది నిరసనకారులను తక్షణం విడుదల చేయాలని, సస్పెండైన విలేజీ చీఫ్‌లను తిరిగి నియమించాలని డిమాండ్ చేస్తున్నారు. సియాంగ్ ప్రాంత ప్రజల ఆందోళనలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైతే ఇది ఇతర సమస్యలకు దారి తీస్తుంది. ప్రజల్లో పెల్లుబుకుతున్న నిరసనను తమ ప్రయోజనాలకు అనువుగా ఉపయోగించుకోవడానికి వ్యతిరేక శక్తులకు అవకాశం కల్పించినట్టు అవుతుంది. దేశ భద్రత, అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, స్థానిక ప్రజల ప్రయోజనాలు ఈ నాలుగింటి మధ్య సమతుల్యత పాటిస్తూ సియాంగ్ డ్యామ్ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లక తప్పదు.

మార్కెట్లోకి న్యూ హార్నెట్ 125, షైన్ 100 డిఎక్స్

ఆవిష్కరించిన రవాణా, యూత్ అండ్ స్పోర్ట్స్ మంత్రి రాంప్రసాద్ రెడ్డి

అనంతపురం : అనంతపురం ఆర్ ఎఫ్ రోడ్ లోని శివ సాయి హోండా షోరూంలో ఇటీవల హోండా సంస్థ రూపొందించిన న్యూ హార్నెట్ 125, షైన్ 100 డిఎక్స్ సరికొత్త ద్విచక్ర మోడల్స్ ను రాష్ట్ర రవాణా, యూత్ అండ్ స్పోర్ట్స్ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ '%' యువతకు నచ్చే విధంగా హోండా సంస్థ వాహనాలను రూపొందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా శివ సాయి హోండా సంస్థ 21 సంవత్సరాలుగా సుదీర్ఘమైన సేవలు అందించి ప్రజల ఆదరణ పొందడం అభినందనీయమన్నారు. ఈ నేపథ్యంలో 21 వ వార్షికోత్సవ సందర్భంగా తీసిన లక్కీ డ్రా లో సత్య సాయి జిల్లా చెన్నే కొత్తపల్లికి చెందిన వంశీకృష్ణకు లక్కీ డ్రాలో లభించిన ఆపిల్ మొబైల్ ను మంత్రి చేతుల మీదుగా అందించారు. ఈ నేపథ్యంలో శివ సాయి హోండా అధినేత మల్లికార్జున

మాట్లాడుతూ వాహనదారులకు శివ సాయి హోండా రెండు దశాబ్దాలుగా సేవలందించి ఆదరణ పొందామని చెప్పారు. భవిష్యత్తులోనూ నాణ్యమైన నమ్మకమైన సేవలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ వీర్రాజు, సిటీ యూనియన్ బ్యాంకు మేనేజర్ రాజేష్, శివ సాయి హోండా సేల్స్ మేనేజర్ శేషాద్రి, సర్వీస్ మేనేజర్ షఫీ, టాటా గోల్డ్ ఇన్సార్ట్ రావు, శివ సాయి హోండా అకౌంటెంట్ రాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఖర్చులతో సతమతం

అయోమయంలో 58 శాతం కుటుంబాలు వాల్డ్‌పానెల్ బై నుమెరేటర్ రిపోర్ట్

న్యూఢిల్లీ :

పెరిగిన ధరలు, ఖర్చులతో దేశంలోని సగంపైగా కుటుంబాలు సతమతం అవుతోన్నాయి. ఖర్చులను ఎలా అధిగమించాలో అర్థం కావడం లేదని 58 శాతం కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేశాయని వాల్డ్‌పానెల్ బై నుమెరేటర్ రిపోర్ట్‌లో తెలిపింది. వినియోగదారులు ట్రెండ్స్‌ను పరిశోధించే ఈ గ్లోబల్ రీసెర్చ్ సంస్థ 6,000పైగా కుటుంబాల అభిప్రాయాలతో.. ఖర్చు 3.0 అనే అధ్యయనం చేసింది. ఆ వివరాలు.. 2025 మార్చితో ముగిసిన త్రైమాసికంలో భారతీయుల కుటుంబాల సగటు వ్యయాలు 14 శాతం పెరిగి రూ.56,135కు చేరింది. ఇది ఆదాయం కంటే ఎక్కువని వెల్లడించింది. 2022లో సగటు త్రైమాసిక ఖర్చులు సుమారు రూ.42,000గా ఉన్నాయి.

గ్రామీణ ప్రాంతాల్లోని కుటుంబాలు, తక్కువ ఆదాయాలు గల వర్గాలు ఖర్చులలో ఏకంగా 18 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. అదే విధంగా నగరాల్లోని ఉన్నత ఆదాయ కుటుంబాల్లో కూడా త్రైమాసిక ఖర్చుల్లో 15 శాతం పెరుగుదల నమోదయ్యింది. భారతీయ కుటుంబాల్లో గత మూడేళ్లలో ఆర్థిక ఒత్తిడి విపరీతంగా పెరిగింది. వినియోగదారులు అవసరమైన ఖర్చులను, రుణ బాధ్యతలను సమతుల్యం చేయడానికి ఇబ్బంది పడుతున్నారు. "ఖర్చులు పెరుగుతున్న నగర, గ్రామీణ ప్రాంతాల్లో, చాలా కుటుంబాలు అవసరమైన వస్తువులు, పొదుపు, రుణ చెల్లింపులకు ప్రాధాన్యత ఇస్తున్నాయి. వినియోగదారులు తమ ఎంపికలలో మరింత జాగ్రత్తగా ఉంటున్నారు. బ్రాండ్‌లకు ఇది ఒక కీలక సమయం. వారు వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా సరసమైన, అవసరమైన, బాధ్యతాయుతమైన విలువను అందించే విధంగా తమ వ్యూహాలను రూపొందించాలి." అని వరల్డ్‌ప్యానెల్ బై న్యూమరేటర్ సౌత్ ఆసియా మేనేజింగ్ డైరెక్టర్ కె రామకృష్ణన్ అన్నారు. దేశంలోని 58 శాతం కంటే ఎక్కువ గృహాలు ఖర్చులను నిర్వహించడంలో ఇబ్బంది పడుతున్నాయని తమ రిపోర్ట్‌లో తేలిందన్నారు. ఇది గత సంవత్సరం 38 శాతంతో పోలిస్తే చాలా ఎక్కువన్నారు. కేవలం 17 శాతం కుటుంబాలు మాత్రమే సౌకర్యవంతంగా జీవిస్తున్నాయన్నారు. మిగిలినవారు ఏదో విధంగా ఖర్చులను నిర్వహిస్తున్నాయన్నారు. బడ్జెట్లు కుంచించుకుపోతుండటంతో భారతీయ వినియోగదారులు తమ ఖర్చులను ప్రాథమిక అవసరాలపై కేంద్రీకరిస్తున్నారు. సుమారు 80 శాతం మంది అవసరమైన కిరాణా సామాగ్రిని మాత్రమే కొంటున్నట్లు తెలిపారు. చాలా మంది చౌకైన బ్రాండ్‌లకు మారుతున్నారు. ఆకస్మిక కొనుగోళ్లను తగ్గిస్తున్నారు.

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

పేపర్‌పై 18 శాతం జిఎస్‌టి అనుచితం

కాగితం విలాస వస్తువు కాదు

తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ ఆందోళన

బిజినెస్ బ్యూరో : కేంద్ర ప్రభుత్వం కాగితంపై 18 శాతం వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) వేసిందని.. ఇది అనుచితమని తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు అభిషేక్ విజయవర్గీ అన్నారు. పేపర్ విలాస వస్తువు కాదని.. ఇది అత్యవసర వస్తువని ప్రభుత్వం గుర్తించాలని సూచించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు, ప్రచురణకర్తలు, ప్రింటర్లు, ప్యాకేజింగ్ పరిశ్రమ సహా సమాజంలో ఎంతో మంది ప్రతిరోజూ ఉపయోగించే ఒక అత్యవసర వస్తువు కాగితం అన్నారు. దీనిపై ఇటీవల జిఎస్‌టిని 18 శాతానికి పెంచడం వల్ల విద్య, సంబంధిత పరిశ్రమలపై అధిక భారం పడుతుందన్నారు. కాగితం కేజీ రూ.70, జిఎస్‌టి ఐదు శాతం కలిపితే రూ.73.50 అవుతుందన్నారు. అదే 18 శాతం జిఎస్‌టి అయితే రూ.82.60 అవుతుందన్నారు. కిలోపై అదనంగా 12 శాతం భారం పడనుందన్నారు. నూతన జిఎస్‌టితో నోటుబుక్స్, పాఠ్య పుస్తకాలు, పరీక్ష పత్రాలు, ప్యాకేజింగ్, రోజువారీ ఉత్పత్తులపై అనేక రెట్లు పెరుగుతుందని చెప్పారు. దేశంలో కాగితం పరిశ్రమ అడవులను నరకడం లేదన్నారు. సొంతంగా చెట్లను సాగు చేస్తుందన్నారు. కాగితంపై జిఎస్‌టిని 5 శాతానికి తగ్గించాలని డిమాండ్ చేశారు.

ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

దేవరకద్రలో నూతన బస్ డిపో ఏర్పాటు చేయాలి

??మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఎమ్మెల్యే +వీ= విజ్ఞప్తి

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి కలిసి దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో నూతన బస్ డిపో ఏర్పాటు చేయాలని కోరారు.

నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు, వివిధ ప్రాంతాలకు బస్సుల రాకపోకలను సులభతరం చేసేందుకు దేవరకద్రలో బస్ డిపో ఏర్పాటు అవసరమని వివరించారు. బస్ డిపో అందుబాటులోకి వస్తే ప్రయాణికులకు మరింత సౌకర్యం కలగడంతో పాటు ప్రజా రవాణా వ్యవస్థ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే +వీ= చేసిన విజ్ఞప్తిపై మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్య పరిష్కారానికి, మెరుగైన రవాణా సదుపాయాల కల్పనకు ఎమ్మెల్యే చేస్తున్న ప్రయత్నాలు దేవరకద్ర అభివృద్ధిపై ఆయనకున్న ప్రత్యేక శ్రద్ధను ప్రతిబింబిస్తున్నాయి.

ఔర్ ఏక్ బార్ +వీ=

??టీం +వీ=

కాంగ్రెస్ సీనియర్ నేత మైనంపల్లి హన్మంత్ రావు ఆధ్వర్యంలో చలో ఢిల్లీ రామ్ లీల మైదానం వంద కార్లతో ఢిల్లీ బయలుదేరిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

అల్వాల్ స్థానిక ముత్యాలమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ఢిల్లీ బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులురోడ్డు మార్గం గుండానే ఢిల్లీ బయలుదేరిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఎమ్మెల్యే రోహిత్ జెండా ఊపి కాన్వాయ్ ప్రారంభించిన మైనంపల్లి హన్మంత్ రావుఎమ్మెల్యే రోహిత్ సీనియర్ కాంగ్రెస్ నేత మైనంపల్లి హనుమంతరావు డి సి సి అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వజ్రెష్ యాదవ్ నాయకులు మాట్లాడుతూ ఎన్ని ఆటంకాలు సృష్టించిన ఢిల్లీ వెళ్లి తీరుతాందక్షిణ మధ్య రైల్వే అనుమతి

నిరాకరించింది 100 కార్లతో కాన్వాయిగా ఢిల్లీ వెళ్తున్నాంసర్ కు వ్యతిరేకంగా మా నేత రాహుల్ గాంధీ గళం విప్పారుప్రజాస్వామ్యము భవిష్యత్తు కాపాడే కార్యక్రమం రాహుల్ గాంధీ తీసుకున్నారుచలో ఢిల్లీ రాంలీలా మైదానం కార్యక్రమం విజయవంతం చేస్తాంబిజెపి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను ఆపే ప్రయత్నం చేస్తుందినాగపూర్, వారణాసిలో బిజెపి ఓడిపోయింది అక్కడి నుండే పతనం మొదలైందిఅతి తొందర్లో రాహుల్ గాంధీ ప్రధాని అవుతారు కాంగ్రెస్ జెండా కేంద్రంలో ఎగురుతుందిధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం అంటేనే మేము బిజెపి మెడలు వంచినంజ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసేంత వరకు విడిచిపెట్టం

చలో ఢిల్లీ రామ్‌లీలా మైదాన్‌కు భారీ కాన్వాయ్ ప్రారంభం

కాంగ్రెస్ జెండా ఊపి కాన్వాయ్‌ను ప్రారంభించిన డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ఓట్ బచావో -- దేశ్ బచావో నినాదంతో నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో

నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు మద్దతుగా, ఈరోజు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమత్ రావు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ గార్ల ఆధ్వర్యంలో ఢిల్లీకి బయలుదేరిన భారీ కాన్వాయ్‌ను మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ జెండా ఊపి ప్రారంభించారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు రక్షణ లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో ఢిల్లీకి తరలివెళ్తున్నారు. ఓటు చోరీకి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

తుంగతుర్తి నియోజకవర్గం

శాలిగౌరారం మండలం ఇటికలపాడు గ్రామ మాజీ సర్పంచ్ అంబటి అంజయ్య గారు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, వారి అంతిమయాత్రలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారు పాల్గొని నివాళులు అర్పించారు

ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ధైర్యంగా ఉండాలని, కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం యాదవ్ గారిని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్ లోకేష్ యాదవ్

ఉమ్మడి ఖమ్మం జిల్లాకు డీసీసీబీ చైర్మన్ గా పని చేసిన టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మరియు యాదవ సంఘం నాయకులు కూరాకుల నాగభూషణం యాదవ్ గారు ఇటీవల

అనారోగ్యంతో హాస్పిటల్లో జాయిన్ అయి ఇంటికి వచ్చిన క్రమంలో ఈరోజు టి పి సి సి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ లోకేష్ యాదవ్ పరామర్శించి యోగ క్షేమాలు తెలుసుకొని త్వరగా కోలుకొని జన జీవితంలోకి రావాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా పలు కీలకమైన రాజకీయ అంశాలు చర్చకు వచ్చాయి. చట్టసభల్లో బీసీ ల ప్రాతినిధ్యం కొరకు 60 శాతం ఉన్న దీజ లు పార్టీలకతీతంగా ఐక్యం కావాల్సిన అవసరం ఆసన్నమైందని అభిప్రాయపడ్డారుఈ కార్యక్రమం లో పాల్గొన్న నాయకులు మూడు ముంతల గంగరాజు యాదవ్, సత్తి వెంకన్న యాదవ్, గుమ్మా రోశయ్య యాదవ్, సింగాల భిక్షం యాదవ్, నాగరాజు యాదవ్, చిత్తారు శ్రీను యాదవ్, సైదులు యాదవ్, సతీష్ యాదవ్, గంగాధర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

నకిరేకల్ నియోజకవర్గం

ఈరోజు నకిరేకల్ మున్సిపాలిటీ కేంద్రాల్లోని 17వ వార్డుకు చెందిన కొప్పు లింగమ్మ ఇటీవల మృతి చెందడంతో వారి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆర్థిక సాయం అందజేసిన

దైద రవీందర్ గారు

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

హైదరాబాద్ కోకాపేట లో మున్నూరు కాపు ఆత్మ గౌరవ భవన నిర్మాణానికి 5 కోట్లు కేటాయించినందున జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే కల్చరల్ సెంటర్ లో మున్నూరు కాపు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు కార్యక్రమంలో మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారితో, ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ గద్వాల విజయ లక్ష్మి, ఎమ్మెల్సీ దండే విఠల్,మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ , కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ తదితరులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు పాల్గొన్నారు...

ఛలో ఢిల్లీ ఓటు కాపాడుకుందాం దేశాన్ని రక్షించుకుందాం

నవంబర్ 1 రాంలీలా మార్చ్‌కు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారి పిలుపు

ఇది ఏ ఒక్క పార్టీ కోసమో చేస్తున్న పోరాటం కాదు భారతదేశ ఆత్మను కాపాడుకునే ప్రజా ఉద్యమం

రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉన్న ఈ సమయంలో యువత, విద్యార్థులు, పౌరులంతా ఒక్కటి కావాల్సిన సమయం వచ్చింది. లాఠీలకు, పోలీసులకు భయపడకండి దేశ రక్షణ కోసం నవంబర్ 1న ఢిల్లీలోని రాంలీలా మైదానానికి తరలిరండి

వేదిక రాంలీలా మైదానం ఢిల్లీ

తేదీ: నవంబర్ 1

కూసుకుంట్ల రాజు రెడ్డి

ఆర్ టీ ఏ మెంబెర్ తెలంగాణ

ఎంఎస్ఎఫ్ సంస్థాగత నిర్మాణం కోసం నిన్న రాత్రి ఎమ్మార్పిఎస్ ప్రధాన నాయకత్వంతో జరిగిన జూమ్ వీడియో కాన్ఫరెన్ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ. మందకృష్ణ మాదిగ గారు పాల్గొని మాట్లాడిన సమావేశంలో పాల్గొన్నడం జరిగింది
బోడ సునీల్ మాదిగ
ఎమ్ ఆర్ పి ఎస్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు
జనగామ జిల్లా ఇంచార్జీ

నిబంధనలు ఉల్లంఘిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న రిషి ఇంజనీరింగ్ మరియు డిగ్రీ కళాశాలపై ఉన్నత విద్యా మండలి లో ఫిర్యాదు....బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్

కూకట్‌పల్లి లోని రిషి ఇంజనీరింగ్ మరియు డిగ్రీ కళాశాలలో నిబంధనలు ఉల్లంఘిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న రిషి ఇంజనీరింగ్ మరియు డిగ్రీ కళాశాలలో అనగా కామన్ క్యాంపస్ యాక్సెస్, లాబొరేటరీ సౌకర్యాలు, విద్యా మౌలిక సదుపాయాలు మరియు విద్యార్థుల భద్రత సౌకర్యాలు లేకుండా నడుపుతున్న రిషి కాలేజీని వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుని యజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్ ఈరోజు ఉన్నత విద్యా మండలి కార్యదర్శి కి ఫిర్యాదు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా బోరెల్లి సురేష్ మాట్లాడుతూ హైదరాబాద్లోని కూకట్పల్లిలో గల రిషి ఇంజనీరింగ్ కాలేజ్ మరియు రిషి డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ యొక్క మౌలిక సదుపాయాలు, విద్యా సౌకర్యాలు మరియు క్యాంపస్ ఏర్పాట్లకు సంబంధించిన అనేక సమస్యలు ఉంటున్నాయని ఖ+జ, ా×జుజు నిబంధనలను పాటించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ యజమాన్యం విద్యార్థుల భద్రతను గాలికి వదిలేసి సెక్యూరిటీల రూపంలో రౌడీలను పెట్టి కళాశాలలు నడుపుతున్నారు..

అదేవిధంగా ఇంజనీరింగ్ కాలేజ్ మరియు డిగ్రీ కాలేజ్ ఒకే ప్రాంగణంలో, ఒకే కామన్ ఎంట్రన్స్ గేట్‌తో నడుస్తున్నాయని మా దృష్టికి వచ్చింది. లాబొరేటరీలు మరియు ఇతర అవసరమైన విద్యా సౌకర్యాలు సరిపడా ఉన్నాయా అనే దానిపై కూడా అనుమానాలు ఉన్నాయి. యూనివర్సిటీ అఫిలియేషన్ నిబంధనలు, టెక్నికల్ విద్యా ప్రమాణాలు మరియు విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా ఉన్నాయో లేదో తనిఖీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో, క్షుణ్ణంగా మరియు నిష్పాక్షికంగా ఈ క్రింది అంశాలను తనికి చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు కామన్ ఎంట్రన్స్ మరియు షేర్డ్ క్యాంపస్,లాబొరేటరీ సౌకర్యాలు,విద్యా మౌలిక సదుపాయాలు మరియు అర్హత కలిగిన అధ్యాపకులు మరియు సిబ్బంది,విద్యార్థుల భద్రత తదితర అంశాలపై వెంటనే ఉన్నత విద్యా మండలి అధికారులు స్పందించి ఆ కాలేజీ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు...

ఎల్‌నినో ప్రభావం.. తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

??ఇన్‌చార్జి మంత్రి దామోదర రాజనర్సింహకు ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (+వీ=) విజ్ఞప్తి

ఎల్‌నినో ప్రభావంతో రాబోయే రోజుల్లో దేవరకద్ర నియోజకవర్గ గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (+వీ=) కోరారు.

ఈ మేరకు హైదరాబాద్‌లోని సచివాలయంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి, వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.

నియోజకవర్గంలోని గ్రామాల్లో తాగునీటి కొరత ఏర్పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

చేపట్టాలని, అవసరమైన చర్యలు తీసుకునేలా జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. తాగునీటి సరఫరాకు అవసరమైన నిధులు పెద్ద ఎత్తున కేటాయించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిపై మంత్రి సానుకూలంగా స్పందించారు.

కనగల్ మండల కెవిఆర్ సోషల్ మీడియా న్యూస్ జి.యడవల్లిలో శ్రీ రైతు మిత్ర ఆగ్రో ఏజెన్సీ ప్రారంభం

ప్రారంభోత్సవంలో పాల్గొన్న కనగల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గడ్డం అనూప్ రెడ్డి కనగల్ మండలం జి.యడవల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ రైతు మిత్ర ఆగ్రో

ఏజెన్సీ ఫర్టిలైజర్ ఎరువుల షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కనగల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గడ్డం అనూప్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై షాప్‌ను ప్రారంభించారుఈ సందర్భంగా అనూప్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో రైతులకు అందుబాటులో ఉండేలా ఎరువుల దుకాణాన్ని ఏర్పాటు చేసిన యజమాని సైదులును అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. రైతులకు అవసరమైన ఎరువులను సకాలంలో అందుబాటులో ఉంచడం వ్యవసాయ రంగానికి ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. రైతులకు నాణ్యమైన ఎరువులను అందిస్తూ, వారి అవసరాలకు అనుగుణంగా షాప్ నిర్వాహకులు సేవలందించాలని ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పర్సనబోయిన వెంకటేశం, నల్గొండ మార్కెటింగ్ డైరెక్టర్ గౌని నరేష్, డోల్పర్తి శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు కర్నాటి పెద్దగిరి, చికెన్ వెంకన్న, పోలే దామోదర్, ఉమాపతి, బొమ్మకంటి చంద్రమౌళి, గౌని రాములు, దొమ్మేటి నాగరాజు, కర్నాటి సత్యం, గౌని కరుణాకర్, దోంతరబోయిన నాగరాజ్, తలారి గణేష్, మాథగోని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పేదోడి సొంతింటి కల సాకారం...

పేదింటి బిడ్డలకు నాణ్యమైన విద్యే లక్ష్యం
అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు
ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను నిజం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకం

ద్వారా ప్రభుత్వం ముందుకు సాగుతోంది
పేదింటి బిడ్డలకు నాణ్యమైన విద్య
విద్యారంగంలో ఆధునిక మార్పులు తీసుకొస్తూ విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయాలు కల్పించే దిశగా అడుగులు వేస్తోంది
నేనావత్ బాలు నాయక్
శాసనసభ్యులు –దేవరకొండ

మేడి పాపన్న నాయకత్వంలోఎమ్ ఆర్ పి ఎస్ గ్రామ మండల కమిటీల నిర్మాణం చేపట్టాలి

ఎమ్ ఆర్ పి ఎస్ తెలంగాణ జాతీయ అధ్యక్షులు. మేడి పాపన్న మాదిగ. రాష్ట్ర అధ్యక్షులు కేదాసి మోహన్ మాదిగ ఆదేశాల మేరకు ఈరోజు కోదాడ నియోజకవర్గం పట్టణ కేంద్రంలో నియోజకవర్గ ఇన్చార్జ్ బచ్చలకూరి నాగరాజు అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయనైనది ఈ సమావేశంలో ముఖ్యులుగా పాల్గొన్న.. జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు మాదిగ సూర్యాపేట జిల్లా ఇంచార్జ్ మేళ్లచెరువు ముక్కంటి మాదిగ పాల్గొని చింతా బాబు మాదిగ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే దళితులకు అంబేద్కర్ అభయాసం స్కీం కింద 12 లక్షల రూపాయలు ఇస్తామని చేవెళ్లే డిక్లరేషన్ లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు ఖర్గే గారు రేవంత్ రెడ్డి గారు హామీ ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు కూడా కార్యాచరణ రూపొందించలేదు. రేవంత్ రెడ్డి గారు అమలు చేయాలని కోరుతున్నాము లేనిపక్షంలో మాదిగల ఆగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వం గురికావాల్సి వస్తుంది అని హెచ్చరిస్తున్నాము.మేడి పాపన్న నాయకత్వంలో ఎమ్ ఆర్ పి ఎస్ గ్రామ మండల నిర్మాణ కమిటీ వేయాలని జిల్లా ఇంచార్జ్ మేళ్లచెరువు ముక్కంటి మాట్లాడినారు అనంతరం కోదాడ మండల ఇంచార్జ్ నార్కట్ల ప్రసాద్ మాదిగ అనంతగిరి మండల ఇంచార్జ్ కొత్తపల్లి శ్రీనివాస్ మాదిగ చిలుకూరు మండల ఇంచార్జ్ బొల్లె పోగురాజేష్ మాదిగ మునగాల మండల ఇంచార్జ్ లంజపల్లి శ్రీనివాస్ మాదిగ నడిగూడెం మండల ఇంచార్జ్. కొత్తపల్లి నరహరి మాదిగ. మోతే మండల ఇంచార్జ్ కత్తుల రవి మాదిగ నియమించినారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహం మాదిగ జిల్లా కార్యదర్శి బొల్లె పోగు స్వామి మాదిగ ఎమ్ ఎస్ ఎఫ్ నియోజకవర్గ నాయకులు పిడమర్తి బాబురావు.. పట్టణ అధ్యక్షులు. ఏర్పుల చిన్ని మాదిగ . దేగ బుడగ జంగాల అధ్యక్షులు సంకుల ముత్తయ్య లు పాల్గొన్నారు

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

దివంగత జర్నలిస్టు దత్తురెడ్డి కుటుంబానికి అండగా మంత్రి
దత్తురెడ్డి భార్య ప్రియాంకకు న్యాక్‌లో అసిస్టెంట్ ఇన్‌స్ట్రక్టర్ ఉద్యోగం
గతంలో దత్తురెడ్డి మృతితో విషాదంలో ఉన్న కుటుంబానికి పరామర్శ రూ.4 లక్షల ఆర్థిక సాయం
భార్యకు ఉద్యోగం ఇప్పిస్తానని నాడు హామీ.. నేడు అమలు
సంగారెడ్డిలో ఉద్యోగ అవకాశం కల్పించిన మంత్రి.. పర్మినెంట్ చేస్తామని భరోసా
అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసిన కోమటిరెడ్డి..
మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన దత్తురెడ్డి కుటుంబ సభ్యులు..
జర్నలిస్టు కుటుంబానికి అండగా నిలిచిన
మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై జర్నలిస్టుల హర్షం

17వ రోజుకు చేరిన ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమ్మె.. అమ్మవారికి బోనం సమర్పించి నిరసన

నల్గొండ, అక్టోబరు 29 (అన్వేషనేత్రం ప్రతినిధి):

తమ సమస్యలను పరిష్కరించి, ఉద్యోగులందరినీ ఎలాంటి షరతులు లేకుండా క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ జాతీయ ఆరోగ్య మిషన్ ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె 17వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా నల్గొండ పట్టణంలోని కలెక్టరేట్ ఎదుట ఉద్యోగులు అమ్మవారికి బోనం సమర్పించి వినూత్నంగా నిరసన తెలిపారు. ఉద్యోగులందరినీ బేషరతుగా క్రమబద్ధీకరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అమ్మవారిని వేడుకున్నారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూక్ష్మజీవ శాస్త్రవేత్త ఉపేందర్, వైద్యులు ప్రియాంక వెంకటేశం శ్రవణ సంబంధిత సమస్యల నిపుణులు అనిల్ సంతోష్ ప్రయోగశాల సాంకేతిక నిపుణులు సురేష్, మౌనిక, డేటా ఎంట్రీ ఆపరేటర్ మల్లికార్జున్‌తో పాటు బహుళ ఆరోగ్య సేవా ప్రదాతలు నర్సింగ్ అధికారులు సహాయక నర్సు-మంత్రసానులు ఇతర ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై డిజిటల్ నిఘా.. హాజరుకు ముఖ గుర్తింపు, వాహనాలకు క్యూఆర్ కోడ్! మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

నల్గొండ, అక్టోబర్ 29 (అన్వేషనేత్రం ప్రతినిధి):

నగరంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు నల్గొండ నగరపాలక సంస్థ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తోంది. కార్మికుల హాజరు నమోదుకు ముఖ గుర్తింపు విధానాన్ని, పారిశుద్ధ్య వాహనాల పనితీరు పర్యవేక్షణకు త్వరిత స్పందన సంకేతాల (క్యూఆర్ కోడ్) విధానాన్ని అమలు చేస్తోంది. ఈ విధానాలతో సిబ్బంది

హాజరు నుంచి వాహనాల నిర్వహణ వరకు పటిష్టమైన పర్యవేక్షణకు అవకాశం కలుగుతోందని మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ముఖ గుర్తింపు విధానం ద్వారా పారిశుద్ధ్య కార్మికుల హాజరును నమోదు చేయడంతో విధులకు హాజరయ్యే సిబ్బంది వివరాల్లో పారదర్శకత పెరుగుతుందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పనుల నిర్వహణను సమర్థంగా పర్యవేక్షించడంతోపాటు, సిబ్బంది పనితీరును మెరుగుపరిచేందుకు ఈ విధానం దోహదపడుతుందన్నారు. వాహనాల నిర్వహణలోనూ సాంకేతికతను వినియోగిస్తున్నట్లు వివరించారు. క్యూఆర్ కోడ్ విధానం ద్వారా వాహనాల రాకపోకలు, చెత్త సేకరణ, తరలింపు, నిల్వ కేంద్రాలకు చేరవేత, డీజిల్ వినియోగం, వాహనాల పనితీరు, మరమ్మతుల అవసరాలను పర్యవేక్షించవచ్చన్నారు. తద్వారా సమయం, ఇంధనం ఆదా కావడంతోపాటు నిర్వహణ వ్యయాన్ని నియంత్రించేందుకు వీలుంటుందని తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నల్గొండ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ, ఆధునిక సాంకేతికత ఆధారంగా ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని మేయర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపమేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ, నగరపాలక సంస్థ కమిషనర్ బి. వంశీకృష్ణ, కార్పొరేటర్లు, అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యమే ముఖ్యం

మున్సిపల్ కార్మికులకు ఉచిత దంత వైద్య శిబిరం ప్రారంభం

నల్లగొండ, అక్టోబర్ 28 (అన్వేషనేత్రం ప్రతినిధి):

నగర పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలని నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి సూచించారు. మున్సిపల్ కార్మికుల కోసం శ్రీ సత్య దంత వైద్యశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కార్మికులు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. విధి నిర్వహణలో భాగంగా నిరంతరం శ్రమించే కార్మికులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడంతోపాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచించారు. దంత సమస్యలు తలెత్తినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని పేర్కొన్నారు. శిబిరంలో వైద్యులు అరవింద్ రెడ్డి, జిశాంక్, నందిని, ఎం.డి. నజీర్ ఖాన్ కార్మికులకు దంత పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సూచనలు అందించారు. కార్యక్రమంలో ఉప మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ, మున్సిపల్ కమిషనర్ బి. వంశీకృష్ణ, కార్పొరేటరు అధికారులు, పాల్గొన్నారు.

బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే ఈవీఎంలను రద్దు చేసి బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికలు నిర్వహించాలి: డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

?(హైదరాబాద్ - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 29, 2026)

?బీజేపీ నాయకులకు ప్రజాస్వామ్యంపై, బ్యాలెట్ పేపర్ విధానంపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే రాబోయే లోక్‌సభ, శాసనసభ ఎన్నికలను ఈవీఎంలకు బదులుగా బ్యాలెట్ పేపర్‌తో నిర్వహించడానికి సిద్ధపడాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆర్‌ఎస్‌ఎస్ కంచుకోట అయిన నాగపూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో బీజేపీకి తీవ్ర భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు.

?ఇటీవల నాలుగు రాష్ట్రాల్లో 28 స్థానాలకు జరిగిన పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు బ్యాలెట్ పేపర్ ద్వారా పారదర్శకంగా జరిగాయని, ఆ ఫలితాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా ప్రస్తావించారని తెలిపారు. బ్యాలెట్ పేపర్ ఎన్నికల ఫలితాలను స్వీకరిస్తున్నామని చెప్పే బీజేపీ నాయకులు, ప్రజాస్వామ్యంలో ఈవీఎంలపై ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రధాన ఎన్నికల అధికారిపై దేశవ్యాప్తంగా తీవ్ర స్థాయిలో అక్రమాల ఆరోపణలు వస్తున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం ఆయనపై చర్యలు తీసుకోకుండా ఎందుకు కాపాడుతోందో, వారి మధ్య ఉన్న లోపకారీ ఒప్పందం ఏమిటో స్పష్టం చేయాలని ప్రశ్నించారు. ?ఎన్నికల ప్రక్రియపై ప్రతి ఓటరుకు సంపూర్ణ విశ్వాసం ఉండడమే ప్రజాస్వామ్యానికి ప్రధాన ఆధారమని డాక్టర్ రామకృష్ణ పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలను కేవలం రాజకీయ విమర్శలకు పరిమితం చేయకుండా, భవిష్యత్తులో జరిగే ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికలన్నింటినీ బ్యాలెట్ విధానంలోనే నిర్వహించేలా కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ఈరోజు సచివాలయంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో నదీ జలాల వినియోగంపై కొన్ని ప్రతిపక్ష పార్టీలు చేసిన తప్పుడు వ్యాఖ్యలకు వాస్తవాలను ప్రజలకు వివరిస్తూ
.అక్టోబర్ 2026 నాటికి, ఈ సీజన్‌లో సాగునీటి అవసరాలకు, విద్యుత్ ఉత్పత్తికి కృష్ణా నది జలాల వినియోగం వివరాలు
శ్రీశైలం రిజర్వాయర
తెలంగాణ: 127.57 టీఎంసీలు.
ఆంధ్రప్రదేశ్: 72.237 టీఎంసీలు
నాగార్జునసాగర్ రిజర్వాయర్
తెలంగాణ: 41.908 టీఎంసీలు
ఆంధ్రప్రదేశ్: 17.207 టీఎంసీలు

.ఈ గణాంకాలను పరిశీలిస్తే, శ్రీశైలం, నాగార్జునసాగర్ రిజర్వాయర్ల నుంచి తెలంగాణ కంటే ఆంధ్రప్రదేశ్ ఎక్కువ కృష్ణా జలాలను వినియోగిస్తోందని బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న ఆరోపణ పూర్తిగా అవాస్తవమని స్పష్టమవుతోందిమేడిగడ్డ అన్నారం సుందిళ్ల బ్యారేజీల మరమ్మతులుమేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మతులు, పునరుద్ధరణ పనులు కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ నియమించిన టెక్నికల్ ఓవర్‌సైట్ కమిటీ మార్గదర్శకాల ప్రకారం చేపడుతున్నాంఈ కమిటీలో జాతీయ డ్యామ్ భద్రతా సంస్థ ఎన్ డి ఎస్ ఏ కేంద్ర జల సంఘం జఔజ ఇతర ప్రభుత్వ సంస్థలకు చెందిన ప్రముఖ నిపుణులు ఉన్నారుఈ కమిటీ ఇచ్చిన సూచనలను అనుసరిస్తూ పరీక్షలు, పరిశోధనలు, మరమ్మతులు, పునరుద్ధరణ పనులను ముందుకు తీసుకెళ్తున్నాంఈ బ్యారేజీల మరమ్మతులు, పునరుద్ధరణ పనులు పూర్తయ్యే వరకు వాటి గేట్లను కిందికి దించేందుకు ఎన్‌డీఎస్‌ఏ అనుమతించడం లేదు
.గేట్లను కిందికి దించకుండా నీటిని ఎత్తిపోసి నిల్వ చేయడం సాధ్యం కాదు.మేడిగడ్డ బ్యారేజీ కూలిపోవడానికి లోపభూయిష్టమైన రూపకల్పన, నిర్మాణమే కారణమని ప్రజలు గుర్తించాలిఅన్నారం, సుందిళ్ల బ్యారేజీలను కూడా వినియోగించలేమని ఎన్‌డీఎస్‌ఏ స్పష్టంగా పేర్కొంది.మేడిగడ్డ బ్యారేజీ కూలిపోవడం వల్ల ప్రాణహిత నదీ జలాలను అక్కడ నిల్వ చేయలేకపోతున్నాం
.ఆ నీరు దిగువకు ప్రవహించి వెళ్లిపోతోంది
.తెలంగాణలో ఎల్‌నినో ప్రభావం మరింత తీవ్రంగా కనిపించడానికి ఇదొక కారణంఎల్‌నినో ప్రతికూల ప్రభావం తీవ్రతరం కావడానికి దోహదపడిన పరిస్థితులకు కారణమైన బీఆర్ఎస్ పార్టీనే, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరంగా ఉంది .ప్రజలు రాజకీయ ఆరోపణలను కాకుండా, వాస్తవాలు, గణాంకాలు, నిపుణుల నివేదికలను పరిశీలించి నిజానిజాలను తెలుసుకోవాలి
మీ
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

నూతన వధూవరులకు శాసన మండలి చైర్మన్ గుత్తా ఆశీస్సులు

నల్లగొండ /మిర్యాలగూడ, అక్టోబరు 29:

పట్టణంలోని శ్రీమన్నారాయణ ఫంక్షన్ హాల్‌లో మాజీ ఎమ్మెల్సీ చెరుకుపల్లి సీతారాములు మనవరాలు మనీషా, మహేష్ వివాహ వేడుక గురువారం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారికి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బి. లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మాజీ ఎమ్మెల్యే ఎన్. భాస్కర్‌రావు తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

బీఆర్‌ఎస్‌కు షాక్.. కాంగ్రెస్‌లోకి చర్లపల్లి సర్పంచ్ బండి రేణుక శంకర్

?(నడికూడ - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 29, 2026)

?నడికూడ మండల పరిధిలోని చర్లపల్లి గ్రామ సర్పంచ్ బండి రేణుక శంకర్ బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో ఆమె కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోగా, ఆయన పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. ?ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ పాలన, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా పార్టీలో చేరినట్లు సర్పంచ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం మరియు గ్రామాభివృద్ధి కోసం

సమన్వయంతో ముందుకు సాగాలని శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి పిలుపునిచ్చారు. ?సర్పంచ్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీకి చెందిన బండి శివకృష్ణ, శరత్, రామస్వామి, నితిన్, సుమన్, గణేష్, రమాకాంత్ సహా దాదాపు 20 మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

నకిరేకల్ నియోజకవర్గంలో కష్టకాలంలో పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు , నాయకుల కు అండగా ఉంటా కాంగ్రెస్ నాయకుడి సంతాప కార్యక్రమంలో -- దైద రవీందర్

కేతేపల్లి మండలం తుంగతుర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు పాల్వాయి గురువయ్య ఇటీవల మృతి చెందడంతో, ఈరోజు నిర్వహించిన వారి దశదినకర్మ కార్యక్రమంలో దైద రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురువయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ?5,000 ఆర్థిక సహాయం అందజేశారు ఈ సందర్భంగా దైద రవీందర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, జెండా

మోస్తూ పార్టీ కోసం శ్రమించిన ప్రతి నాయకుడు, కార్యకర్త తమ కుటుంబ సభ్యుడేనని అన్నారు. కార్యకర్తలకు కష్టం వచ్చినప్పుడు వారి కుటుంబాలకు అండగా నిలవడం తన బాధ్యత అని పేర్కొన్నారుపదవులు శాశ్వతం కాదు ప్రజలతో కార్యకర్తలతో ఉండే అనుబంధమే శాశ్వతం పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు మీ ఇంటి బిడ్డలా అండగా ఉంట అని దైద రవీందర్ భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు, సర్పంచ్ లక్కపాక వెంకన్న, మాజీ సర్పంచ్ పాల్వాయి వెంకటయ్య, పాల్వాయి గామయ్య, మాజీ ఎంపీటీసీ లోకేష్, మెరుగు బిక్షం, లక్కపాక గోవర్ధన్, లక్కపాక వీరస్వామి, సురేష్, సాగర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారుదైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

పాలకుర్తి నియోజకవర్గమీూ యశస్విని రెడ్డి మరియు ప్రజజ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు చర్లపాలెం గ్రామంలో బొమ్మెర మహేందర్ గారు పదవరోజు దశదిన కర్మ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరమార్శించి ఆర్థిక సహాయం అందించడం జరిగింది వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చినారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చర్లపాలెం గోపాలగిరి ధర్మారపు కిరణ్ గారు బీరెల్లి లావణ్య మహబూబ్ రెడ్డి గారు పదో వార్డు సభ్యులు దర్శనాల కవితా మహేందర్ గారు ఐదో వార్డు సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

అన్వేషనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

ఆట

అగార్కర్ వల్లే భువీ కంబ్యాక్ ఆగిపోయిందా?

టీమిండియా స్వింగ్ సుల్తాన్ భువనేశ్వర్ కుమార్ దాదాపు నాలుగేళ్ల తర్వాత మళ్లీ భారత జట్టులోకి రీఎంట్రీ ఇవ్వడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. న్యూజిలాండ్‌తో జరగనున్న టీ20 సిరీస్‌కు ఎంపిక చేసిన జట్టులో భువికి చోటు దక్కడం అభిమానులకు ఊరటనిచ్చింది. అయితే ఇన్నాళ్లూ ఆయనను జట్టులోకి తీసుకోకపోవడానికి మాజీ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కరే ప్రధాన కారణమంటూ ఒక దిగ్భ్రాంతికర కథనం వెలుగులోకి వచ్చింది. అగార్కర్ పదవీ కాలం ముగియడం, ప్రజ్ఞాన్ ఓజా నేతృత్వంలోని తాత్కాలిక సెలెక్షన్ కమిటీ రావడం వెనువెంటనే జరగడంతో భువి కమ్‌బ్యాక్ సాధ్యమైంది.గత కొంతకాలంగా ఐపీఎల్, దేశవాళీ క్రికెట్‌లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్నప్పటికీ భువనేశ్వర్ కుమార్‌ను అగార్కర్ సెలెక్షన్ కమిటీ వరుసగా పక్కన పెడుతూ వచ్చింది. భవిష్యత్తు అవసరాల కోసం కేవలం యంగ్ ఫాస్ట్ బౌలర్లను మాత్రమే ప్రోత్సహించాలని అగార్కర్ గట్టిగా భావించడమే దీనికి కారణమని తెలుస్తోంది. కమిటీలోని మాజీ పేసర్ ఆర్‌పీ సింగ్ పలుమార్లు భువీ పేరును ప్రతిపాదించినా, అగార్కర్ మద్దతు లభించకపోవడంతో ఆయన రీఎంట్రీ ఆలస్యమైందని ఆ నివేదిక పేర్కొంది. అజిత్ అగార్కర్ చీఫ్ సెలెక్టర్‌గా తప్పుకున్న తర్వాత బీసీసీఐ ప్రజ్ఞాన్ ఓజాను తాత్కాలిక సెలెక్షన్ కమిటీ హెడ్‌గా నియమించింది. బాధ్యతలు చేపట్టిన వెంటనే ఓజా, భువనేశ్వర్ అనుభవంపై పూర్తి నమ్మకం ఉంచి న్యూజిలాండ్ పర్యటనకు ఎంపిక చేశారు. స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా లేని లోటును భర్తీ చేసేందుకు, అనుభవజ్ఞుడైన భువీ ఉండటం జట్టుకు ఎంతో ప్రయోజనకరమని సెలెక్టర్లు భావించారు. 36 ఏళ్ల భువనేశ్వర్ కుమార్ ఐపీఎల్‌లో ఆర్‌సిబి వరుసగా రెండు టైటిళ్లు గెలవడంలో కీలక పాత్ర పోషించారు. భువి రీఎంట్రీ కేవలం పాత పేరు చూసి ఇచ్చినది కాదు. ఐపీఎల్ 2025లో ఆర్‌సిబి తరఫున 14 మ్యాచుల్లో 17 వికెట్లు, 2026 సీజన్‌లో 16 మ్యాచుల్లో ఏకంగా 28 వికెట్లు తీసి పర్పుల్ క్యాప్ రేసులో సత్తా చాటారు. భారత్ తరఫున ఇప్పటివరకు 87 ు20 మ్యాచ్‌ల్లో 90 వికెట్లు పడగొట్టిన భువనేశ్వర్, కొత్త బంతితో స్వింగ్ చేసే నైపుణ్యంతో మళ్లీ టీమిండియాలో మెరవడానికి సిద్ధమయ్యారు. శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో యంగ్ టీమ్‌తో కలిసి ఆయన న్యూజిలాండ్ సిరీస్‌లో ఆడనున్నారు. న్యూజిలాండ్ సిరీస్ కోసం శ్రేయస్ అయ్యర్ కెప్టెన్‌గా, తిలక్ వర్మ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. జట్టులో అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, వైభవ్ సూర్యవంశీ, అక్షర్ పటేల్, శివం దూబే, నితీష్ కుమార్ రెడ్డి, నమన్ ధీర్, ప్రిన్స్ యాదవ్, మయాంక్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, భువనేశ్వర్ కుమార్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ స్థానం సంపాదించారు. ఈ యంగ్ అండ్ ఎక్స్‌పీరియన్స్ కాంబినేషన్ సిరీస్‌లో ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో చూడాలి.

చరిత్ర మిమ్మల్ని గుర్తుంచుకుంటుంది

టీమిండియా మాజీ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌కు భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ఘనంగా వీడ్కోలు పలికాడు. అగార్కర్ హయాంలో భారత జట్టు మూడు ఐసీసీ ట్రోఫీలు గెలవడాన్ని గుర్తు చేసుకున్న గంభీర్.. భవిష్యత్తులో చరిత్ర అతడిని మరింత గొప్పగా గుర్తుంచుకుంటుందని పేర్కొన్నాడు. “అజిత్ భాయ్.. మీతో కలిసి పనిచేయడం ఎంతో గౌరవంగా భావిస్తున్నా. మీ హయాంలో సాధించిన మూడు ఐసీసీ ట్రోఫీలే మీ నమ్మకానికి నిదర్శనం. ఎప్పుడూ జట్టు ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చారు. చరిత్ర మిమ్మల్ని మరింత గొప్పగా గుర్తుంచుకుంటుంది. ధన్యవాదాలు. మీ భవిష్యత్తుకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు” అని గంభీర్ ‘ఎక్స్’లో పోస్టు చేశాడు. 2023 జులైలో అగార్కర్ చీఫ్ సెలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టాడు. అతడి హయాంలో భారత్ 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్‌కు చేరింది. ఆ తర్వాత 2024 టీ20 ప్రపంచకప్,

అన్వేషనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

సినిమా
CINEMA

'ఆది రుద్ర' సినిమా పోస్టర్ మోషన్ వీడియో రిలీజ్

ఆది సాయికుమార్ హీరోగా త్రిశూల్ ఎంటర్‌టైన్‌మెంట్స్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రంతో ఆసక్తికరమైన ప్రయాణాన్ని ప్రారంభిస్తోంది. దైవిక , అతీంద్రియ రహస్యాలు, ఉత్కంఠభరితమైన సస్పెన్స్ కలగలిసిన కథాంశంతో ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ప్రశాంత్ జి. రుద్రప్ప నిర్మిస్తున్న ఈ చిత్రానికి నవరసన్ కథ, స్క్రీన్‌ప్లే అందించడంతో పాటు దర్శకత్వం వహిస్తున్నారు. దసరా పర్వదినం సందర్భంగా మేకర్స్ ఈ సినిమాకు పవర్‌ఫుల్ టైటిల్‌ను ప్రకటిస్తూ ఆకట్టుకునే పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ చిత్రానికి ‘ఆది రుద్ర’ అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేశారు. టైటిల్ పోస్టర్‌లో ఆది సాయికుమార్ త్రిశూలం పట్టుకుని, వెనక్కి తిరిగి నిలబడిన తీరు ఆకట్టుకుంటోంది. లో యాంగిల్‌లో రూపొందించిన ఈ కంపోజిషన్ ఆయన ఇంటెన్స్ ప్రజెన్స్ మరింత ప్రభావవంతంగా చూపిస్తోంది. ఆకాశాన్ని తాకేలా కనిపించే భారీ పర్వతాకార నిర్మాణంపై దుర్గామాత రూపం దర్శనమిస్తోంది. మరోవైపు, వెలుగుతున్న కాగడాలు పట్టుకున్న భారీ జనసమూహం వృత్తాకారంలో ఉన్న యజ్ఞస్థలాన్ని చుట్టుముట్టిన దృశ్యాలు పోస్టర్‌కు మరింత మిస్టరీని జోడిస్తున్నాయి. మనిషికి, అతీంద్రియ ప్రపంచం పథ్యంలో ఈ కథ సాగనుందనే ఆసక్తిని ఈ విజువల్స్ కలిగిస్తున్నాయి. 1960ల నుంచి 1990ల మధ్య కాలంలో జరిగే కథతో ‘ఆది రుద్ర’ తెరకెక్కుతోంది. ఈ ప్రత్యేకమైన పీరియడ్ నేపథ్యం సినిమాలోని పాత్రలు, విజువల్ స్టైల్, ఆ కాలం నాటి వాతావరణాన్ని మళ్లీ సృష్టిస్తూ, ఆసక్తికరమైన దైవిక రహస్యాన్ని మిళితం చేసి ప్రత్యేకమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ను అందించాలనేది మేకర్స్ లక్ష్యం. ఈ చిత్రానికి ఏజే శెట్టి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ‘కాంతార’, ‘విరూపాక్ష’, ‘మంగళవారం’, తమిళ బ్లాక్‌బస్టర్ ‘మహారాజా’ చిత్రాలతో గుర్తింపు పొందిన ప్రముఖ సంగీత దర్శకుడు బి. అజనీష్ లోక్‌నాథ్ ఈ సినిమాకు సంగీతం సమకూరుస్తుండటంతో అంచనాలు మరింత పెరిగాయి. మోషన్ వీడియోకు ఆయన అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ డివైన్ వైబ్ ను అద్భుతంగా ఆవిష్కరిస్తోంది. దైవత్వం, విశ్వాసం, ఆధ్యాత్మికత, అంతుచిక్కని రహస్యాల చుట్టూ సాగే ‘ఆది రుద్ర’ భావోద్వేగాలు ఉత్కంఠభరితమైన సన్నివేశాలు, ఆకట్టుకునే థియేట్రికల్ ప్రజెంటేషన్‌తో ప్రేక్షకులకు మరపురాని సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ను అందించనుంది. ఆసక్తికరమైన కథాంశం, ప్రత్యేకమైన పీరియడ్ నేపథ్యంతో ఆది సాయికుమార్ కెరీర్‌లో విభిన్నమైన చిత్రంగా నిలవనుంది. ఈ సినిమా షూటింగ్‌ను జనవరిలో ప్రారంభించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. షూటింగ్ షెడ్యూల్, ఇతర నటీనటులు, సాంకేతిక బృందానికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో ప్రకటించనున్నారు ‘ఆది రుద్ర’ తెలుగు, కన్నడ, తమిళం, హిందీ, మలయాళం భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది.

భోగి' సినిమా నుంచి అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని చాటే సాంగ్

చార్మింగ్ స్టార్ శర్వా పీరియడ్ యాక్షన్ డ్రామా ‘భోగి’ ప్రమోషనల్ కంటెంట్‌తో ప్రేక్షకుల మనసులు గెలుచుకుంటోంది. సంపత్ నంది దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం 1960ల ప్రారంభంలో మహారాష్ట్ర?ఆదిలాబాద్ సరిహద్దు నేపథ్యంలో సాగుతుంది. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కేకే రాధామోహన్ నిర్మిస్తుండగా, లక్ష్మీ రాధామోహన్ సమర్పిస్తున్నారు. గ్రామీణ సంప్రదాయాలు, మానవ సంబంధాలు, సామాజిక పరిస్థితులతో ముడిపడిన సహజమైన పల్లెటూరి ప్రపంచాన్ని ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు తీసుకురానుంది. ఇప్పటికే విడుదలైన టీజర్ మంచి ఆసక్తిని రేకెత్తించగా, తొలి పాట ‘ఎగిలివారంగ’ సినిమాలోని పల్లె వాతావరణంతో కూడిన సంగీత ప్రపంచాన్ని పరిచయం చేసింది. దసరాకు ఒక రోజు ముందు మేకర్స్ ఈ సినిమా నుంచి రెండో పాట ‘అన్నయ్య పానం’ ను విడుదల చేశారు. ఐదుగురు చెల్లెళ్లపై ఒక అన్నయ్య చూపించే నిస్వార్థమైన ప్రేమ, ఆప్యాయతలను హృద్యంగా ఆవిష్కరించే ఈ పాటతో పాటు, ప్రధాన జంట ప్రేమకథకు సంబంధించిన కొన్ని అందమైన క్షణాలను కూడా చూపించారు. పల్లెటూరి మట్టి వాసనతో కూడిన పాటలను అందించడంలో ప్రత్యేకత కలిగిన సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో ఈ పాటను మనసు ఆకట్టుకునేల స్వరపరిచారు.భావోద్వేగాల లోతుతో సాగే ఈ మెలోడీ వినగానే ఆకట్టుకుంటుంది. ఆస్కార్ విజేత, గీత రచయిత చంద్రబోస్ సాహిత్యంతో పాటకు మరింత ప్రత్యేకతను తీసుకొచ్చారు. అన్నాచెల్లెళ్ల మధ్య ఉండే అనురాగం, త్యాగం, విడదీయలేని అనుబంధాన్ని తన సాహిత్యంలో అందంగా ఆవిష్కరించారు. సింగర్ శ్రీకృష్ణ తన వోకల్స్ తో ఈ పాటకు ప్రాణం పోశారు. ఆయన వాయిస్ పాటలోని భావోద్వేగాలను మరింత పెంచుతుంది. కథలోని రొమాంటిక్ కోణాన్ని కూడా ఈ పాట ఆవిష్కరిస్తుంది. శర్వా, అనుపమ పరమేశ్వరన్ పాత్రల మధ్య కెమిస్ట్రీని అందంగా చూపించారు. అనీ మాస్టర్ కొరియోగ్రఫీ పాటలోని భావానికి చక్కగా సరిపోగా, సహజమైన పల్లెటూరి వాతావరణం, ఆప్యాయతతో కూడిన కుటుంబ సన్నివేశాలు విజువల్స్‌ను మరింత ఆకర్షణీయంగా మార్చాయి. ఆకట్టుకున్నారు. నిజాయితీతో కూడిన నటనతో తన పాత్రకు భావోద్వేగాల లోతును జోడించారు.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434